# ముఖ్యమంత్రి కార్యాలయము,

# తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్.

పత్రికాప్రకటణ -2 తేది.15-11-2014

వాటర్ గ్రిడ్ పనులు మరింత వేగంగా జరగాలని, నిర్ణీత సమయంలో నల్లాల ద్వారా మంచినీరు అందించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. వచ్చే నెలలో వాటర్ గ్రిడ్ పనులకు శంఖుస్థాపన చేయనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. గ్రిడ్ పనులపై పంచాయితి రాజ్ శాఖ మంత్రి కె.టి. రామారావు, అధికారులు రేమాండ్ పీటర్, నాగిరెడ్డి, శివకుమార్, మిశ్రా తదితరులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

వాటర్ గ్రిడ్ పనులు నిర్వహించేందుకు వారంలోగా వాటర్ గ్రిడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఆఫ్ తెలంగాణ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇంటింటికి నల్లా నీరు అందించడానికి ఏడున్నర కోట్ల మీటర్ల డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ కావాలని, డివిజన్ ల వారీగా ఈ డిస్ట్రి డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ కు సంబందించిన అంచనాలు రూపొందించాలన్నారు. గ్రిడ్ పనుల్లో డిస్ట్రిబ్యూషన్ పైప్ లు సమకూర్చుకోవడం, వీటిని అమర్చుడమే చాలా ముఖ్యమైన అంశమని, అందుకే వెంటనే టెండర్ పిలవాలన్నారు. తెలంగాణలో పైపులు తయారు చేసే కంపెనీలను గుర్తించాలని, వాటితో త్వరలో సమావేశం నిర్వహించాలన్నారు. ఏయే కంపెనీ ఎంత పైప్ లైన్ అందించగలదో తెలుసుకోవాలన్నారు.

ఇప్పటికే వున్న పైప్ లైన్ లో సిమెంట్ పైపు లైన్ తొలగించి, కొత్తగా పివిసి పైపులు వేయాలన్నారు. ఎన్ని సమ్మర్ స్టోరేజి ట్యాంకులు కట్టాలి అనే విషయం గుర్తించాలన్నారు. నదులపై ఎక్కడెక్కడ చెక్ డ్యామ్ లు, ఆనకట్టలు కట్టాలో గుర్తించాలని చెప్పారు. పొరుగునవున్న మహారాష్ట్ర లో ఎలాంటి ఇబ్బంది రాకుండా తానే స్వయంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడతానని చెప్పారు. ప్రధాన పైప్ లైన్ ఏర్పాటు, సెకండరీ

డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్, డిస్ట్రిబ్యూటరీ పనులు, ట్రీట్ మెంట్ ప్లాంట్ల ఏర్పాటు అన్నీ ఏక కాలంలో జరగాలన్నారు. ఈ పనులను సిఇ, ఎస్ఇ స్థాయి సీనియర్ అధికారి పర్యవేక్షించాలన్నారు. ఎంత ఖర్చు అవుతుందని కాకుండా, ఎంత బాగా పని జరిగింది? ఎంతమందికి ఉపయోగపడింది ? ఎన్ని కాలాలు వుంటుంది ? అనేవి చాలా ముఖ్యమని చెప్పారు.

గ్రిడ్ పనులను పర్యవేక్షించడానికి ప్రజలను భాగస్వాములను చేసేందుకు గ్రామీణ మంచినీటి సరఫరా కమిటీని వేయాలని ఇందులో సర్పంచ్ అధ్యక్షుడిగా, మహిళలే సభ్యులుగా వుండాలన్నారు. మున్సిపాలిటీలలో కూడా ఇలాంటి కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. డిస్ట్రిబ్యూటరీ పైపుల ఏర్పాటు జనవరి మొదటి వారానికి పనులు ప్రారంభం కావాలన్నారు. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గం పరిధిలో వాటర్ గ్రిడ్ కోసం భారీ పైలాన్ నిర్మించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**( సిపిఆర్ఓ టు సియం )**